***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం /ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 04 ఫిబ్రవరి, 2021.

## స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఉపసంహరించుకోవాలి

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ విశాఖ ఉక్కు కార్మాగారాన్ని ప్రయివేటీకరించడానికి నిర్ణయించినట్లు ప్రకటించింది. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. ఈ గాయం మానకముందే పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలుచేయకపోగా మన రాష్ట్రానికి వన్నె తెచ్చిన విశాఖ ఉక్కును ప్రయివేటుకు కట్టబెడితే ఉద్యోగావకాశాలు దెబ్బతింటాయి. అభివృద్ధి కుంటుబడుతుంది. ఉన్న యాజమాన్య హక్కులు ప్రయివేటుకు దఖలుపడడమేగాదు, కేంద్ర ప్రభుత్వ షేర్‌హోల్డింగ్ నూటికి నూరు శాతం ప్రయివేటుకి అప్పజెప్పబడుతుంది. స్వావలంబన గురించి మాట్లాడే బిజెపి ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనం. మన సంపదను కార్పొరేట్లు కొల్లగొట్టే ప్రయత్నాలను ఖండించాలని వివిధ రాజకీయ పక్షాలకు వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

ప్రజాప్రయోజనం పేరుతో 20 వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములను ఉక్కు కోసం సేకరించడం జరిగింది. ఈ భూమి విలువ ఈ రోజు మార్కెట్ విలువతో పోలిస్తే కొన్ని లక్షల కోట్లు ఉంటుంది. ఈ కర్మాగారం వలన ఈ ప్రాంతంలో సుమారు లక్షమందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేలాది కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ఆదాయాన్ని ఇస్తున్నది. అత్యంత విలువైన నవరత్న ప్రభుత్వ సంస్థగా గతంలో ప్రభుత్వం గుర్తింపునిచ్చింది. ముడి ఇనుప గనులను కేటాయించకపోయినా, ఈ సంస్థ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, పెద్ద ఎత్తున ఉక్కును ఉత్పత్తి చేసి దేశానికి తోడ్పడింది.

రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అధికారంలో ఉన్న వైఎస్సార్‌సిపి ప్రభుత్వం గళం విప్పాలి. ఇప్పటికే బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. ఇప్పుడు విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడుతుంది. ఇంతకాలం బిజెపిని వైసిపి ఏకోన్ముఖంగా బలపర్చినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనమేమీ లేదు. ఇప్పుడైనా రాష్ట్ర ప్రయోజనాలకోసం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బడ్జెట్‌లో మనకు జరిగిన అన్యాయం మీద ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పల్లెత్తు మాట మాట్లాడలేదు. ఇప్పుడైనా బిజెపి అనుకూల విధానాలు మాని ప్రజా ప్రయోజనాల రీత్యా విశాఖ ఉక్కు పరిరక్షణకు సాగే ఉద్యమంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బిజెపి కుట్రలను ప్రజలు త్రిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (పెనుమల్లి మధు)<br>సిపిఐ(యం) | (వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (జాస్తి కిషోర్‌బాబు)<br>సిపిఐ(యంఎల్) | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (బి.బంగార్‌రావ్)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (బి.ఎస్. అమర్‌నాథ్)<br>యస్‌యుసిఐ(సి) | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |